"మా కుర్రాడికి హవాయి సెప్పులు సూపించండి బాబూ," అని షోకేసుకు పక్కగా నుంచున్న ఓ బక్కచిక్కిన ముసలి వ్యక్తి అడిగాడు మాసిపోయిన అతగాడి బట్టలూ, శరీరమూ చూసి, ఆ షాపువాడికి వళ్లు కంపరమెత్తింది. చచ్చేంత అసహ్యమూ పుట్టుకొచ్చింది. తను వేసుకున్న తెల్లపాంటూ, తెల్ల షర్టూ మాసిపోయినట్టే ఫీలయి, వాటిని సుతారంగా దులుపుకుంటూ "వట్టి లేబరు సరుకు" అని మనసులోనే అసహ్యపడ్డాడు.

స్వామ్య ప్రభుత్వంలో అని షాపువాడికీ సేల్సు మానుకీ ఒకేసారి అనిపించింది.

మరో సేల్సుమాను చూపిస్తున్న రకరకాల చెప్పుల్ని ఆత్రంగా పరీక్షిస్తోంది. ఆరేళ్ళజ్యోతి కొన్నిటిని వేసుకుని నచ్చలేదని పెదాలు చప్పరిస్తోంది. కొన్నింటిని వేసుకోకుండానే దూరం నుంచే అక్కర్లేదంటోంది. ఇదంతా చూస్తుంటే గిరిరావుగారికి తమాషాగా వుంది.

"త్వరగా సెలక్టు చేసుకోమ్మా" అని తొందరచేశారు.

## పి. శశిధర్

# చెప్పులు

"వాళ్ళకేవో హవాయి చెప్పులు కావాలట చూడవోయ్" అని సేల్సుమన్‌ని కేకేసాడు. వాళ్ళని చూసిన సేల్సు మానుకీ మరింత జుగుప్స కలిగింది తన ప్రొప్రయిటరుకిలాగే అతడికీ లేబరు "చెమటకంపు" కొడతారుమరి.

"ఇంకా నయం నుంచునే అడుగుతున్నాడు. దుమ్ముకొట్టుకున్న ఆ బట్టలతో దర్జాగా వొచ్చి కుర్చీలో కూర్చోలేదు. అలా కూచున్నా ఏంచేస్తాం ఈ ప్రజా-

విసుగ్గానే ఓ సైజు హవాయిచెప్పులు తీసుకొని ఆ ముసలవాడి పదేళ్ళ కుర్రాడి ముందు పెట్టాడు సేల్సుమాను. అలా పెట్టం తర్వాత అతడికి మరో విషయం తట్టింది. ఆ ముసలాడుగానీ, పదేళ్ళ కుర్రాడుగానీ చెప్పులేసుకురాలేదు. ఇంటి దగ్గర్నుంచి షాపుదాకా వున్న మట్టినీ, దుమ్మునీ శ్రద్ధగా మరీ తొక్కి వచ్చినట్టున్నారు.

కాళ్ళ ముందుపెట్టిన చెప్పుల్ని

వెనక్కి లాగేశాడు.

అలా దుమ్ముకొట్టుకున్న కాళ్ళతో ఈ చెప్పుల్ని ట్రయినేస్తే రేప్పొద్దున్న వేరే కష్టమర్లు వీటిని కొనడం కష్టం అవుతుంది. అయినా ఉన్న చెప్పులేవైనా వేసుకురాకూడదూ" అని చీదరించుకున్నాడు.

"సెప్పులుంటే కొనుక్కునేందుకెందుకొస్తాం బాబూ?" అని అడగదల్చుకున్నాడేమో గానీ అడగలేదు ఆ ముసలి.

"దణ్ణం పెడతాను బాబూ కోప్పడకండి" అని కిందకివొంగి తనభుజంమీదున్న తుండు గుడ్డతో తన మనవడి కాళ్ళకంటిన తుడిచాడు. దుమ్ము తప్ప ఏమిలేని ఆ తుండు వల్ల మరింత దుమ్ము ఆ కాళ్ళకి అంటుకుందేమోనన్న అనుమానం సేల్సుమానుకి కలిగింది.

గిరిరావు వింతగా తన మనవడి కాళ్ళు తుడుస్తున్న ఆ ముసలి వాడివేపు చూస్తున్నాడు.

సేల్సుమాను కెందుకో ఆ కుర్రాడు ఆ చెప్పుల్లో కాళ్ళు దూర్చడానికి మనసొప్పలేదు. అందుకని ఆ కుర్రాడి కాళ్ళ పక్కగా పెట్టి కొలత చూశాడు.

"చూశా. ఇవి సరిగా సరిపోతాయి. నచ్చితేనే తొడుక్కోమను" అని ముసలాణ్ణి వుద్దేశించి అన్నాడు.

పదేళ్ళ ఆ కుర్రాడు ముసలి వాడివే పోసారి చూసి ఆ చెప్పుల్లో ఆత్రంగా కాళ్ళు దూర్చాడు. సరిగా సరిపోయాయని సేల్సుమాను మరోసారిఅన్నాడు. అయినా అవి సరిపోయినట్లు ఆ ముసలాడికి కనిపించలేదు. గిరిరావుగారికీ అనిపించలేదు.

"అవిసరిపోయినట్టులేదోయ్. తర్వాతి సైజు చూపించు" అన్నారు. ఆయన ఖరీదైన బట్టలూ, రిస్టువాచీ, రింలెస్ కళ్ళద్దాలూ, బయటనిల్చున్న కారూ ఆ సేల్సుమాన్ని ఆయన మాటలని వూరికే తీసిపారేయడానికి ఆస్కారం యివ్వలేదు.

"ఇవికాకపోతే నీ సైజు చెప్పులు తొడుగుతావా చిచ్ వెధవలేబరు సరుకు. తక్కువకి వస్తాయంటే మూడు చెప్పులైనా కొనుక్కుపోయేరకం" అని స్వగతంగా విసుక్కుని మరో సైజు చూపించాడు.

జ్యోతికి చెప్పులు చూపిస్తున్న సేల్సుమాను మరిన్ని రకాలు తెచ్చి ముందు పడేస్తున్నాడు. వాటిలో తక్కువ ధర వెక్కడ సెలక్టుచేస్తుందోనన్న భయంతో అలాంటివన్నీ జ్యోతి దృష్టికందకుండా దాచిపెడుతున్నాడు.

"ఎంత బాబూ యివి" అని అడిగాడు ముసలివాడు.

"ఎనిమిది రూపాయలు"

ఆ ధర విని ఆశ్చర్యపోయాడు ముసలి

వాడు. "అదేమిటిబాబూ రెణ్ణెళ్ళక్రితం అయిదేనన్నారు" అని అడిగాడు. పాపం చాలా రోజులనుంచే అనుకుంటున్నాడు బడిలోచదువుకునే తన మనవడికిచెప్పులు కొని పెట్టాలని. రెణ్ణెళ్ళక్రితమే ధర కనుక్కొని వెళ్ళాడు. ఇన్నాళ్ళకి అయిదు రూపాయలు వెనకెయ్యగలిగాడు.

రెండు జతలకీ డబ్బు చెల్లించి బయటకు వస్తుంటే ఓ మూలగా నుంచున్న ఆ ముసలాడు ముందుకొచ్చి. "ధరమ పెబువులు బాబూ తపటు. మీ పిల్లా పాపా సానాకాలం సల్లగా వుండాల" అని కళ్ళనీళ్ళలాంటి ఆనంద బాష్పాలతో నమస్కరించాడు.

"నా పిల్లలకు నీ ఆశీర్వచనాలు చాలు తాతా" అని గిరిరావుగారు కారువేపు నడిచారు. జ్యోతిఅప్పటికే కారులోకెక్కి, తనుతీసుకున్న చెప్పుల జతని కారులో కూచున్న తన అన్నయ్యకి చూపిస్తోంది.

"అక్కడ ఎన్నిరకాల చెప్పులున్నా చూసుకున్నావ్. నిజంగా ఆ బంగారం రంగు చెప్పులు నీకైతే బ్రహ్మాండంగా వుంటాయిరా" అని, హఠాత్తుగా వాడి కళ్ళలో నీళ్ళు చూసి ఆగిపోయింది. కారు సమీపించిన గిరిరావుగారు ఏడుస్తూన్న తనకొడుకువేపూ, వాడి పోలియో కాళ్ళవేపూ భారంగా చూస్తూ నిల్చుండి పోయారు ။

"హుం : రెండు రోజుల క్రితం ధరలే యిపేళ లేవు:" అని వ్యంగ్యంగా అన్నాడు సేల్సుమాను. అలా అనడంలో రవంత కోపమ్మూ కలిపాడు. అలా విసుగ్గా కోపంగానే అన్నా, అందులో జోకున్నదని హఠాత్తుగా తెలిసి, అధినందన దొరుకుతుందేమోనని గిరిరావుగారి వేపోసారి చూసి నిరాశ చెందాడు.ఆయన ముఖంలో ఎందుకో ఆ ముసలాడి ముఖం లోకంటే ఎక్కువ దుఃఖం వున్నట్టనిపించిందతనికి.

"అలాగయితే మళ్ళీ వొస్తాము బాబూ" అన్నాడు ముసలాడు నిస్పృహతో. బంగారం లాటి చెప్పులని మట్టి చేసి పోతున్నారని ఆ సేల్సుమానుకీ, షాపువాడికీ కోపం తారస్థాయికి చేరుకుంది.

"ఇవి తీసుకుంటా డాడీ"అని జ్యోతి ఏవో తీసి చూపించింది. ఎటో చూస్తూ ఏదో ఆలోచిస్తున్న గిరిరావుగారు సరేనని తలూపి ఆ సేల్సుమానుని పిలిచారు.

"చూడూ, ఆ హవాయి చెప్పులు వాళ్ళని తీసుకోమను. డబ్బులు నేనిస్తాను అన్నారు. సేల్సుమానూ, షాపువాడూ, ముసలివాడూ అప్రతిభులయారు. ఆ పదేళ్ళ కుర్రాడు మాత్రం జ్యోతి సెలక్టు చేసుకున్న చెప్పుల జత వంక ఆశగా చూస్తున్నాడు.

అనామిక